www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
akshithanews akshithatelugudaily
బుధవారం 9, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 167 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# కేటీఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ



భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు.

వార్త 2లో

# రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

- బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి
- రేక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్
- మీడియాతో కేటీఆర్



వార్త 2లో

# వృద్ధి రేటులో వెనకబడ్డ తెలంగాణ

- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు.

వార్త 2లో

## పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ఎస్

# భావజాలం వ్యతిరేకం

- జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



వివరాలు 5లో..



సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్ప కోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మాదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు.



## బాంబు పేలుళ్ల

# ముష్కరులకు ఉరి

- దిల్‌షుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..
- ఉరిశిక్ష వేసిన హైకోర్టు

వార్త 2లో

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది.

# విచారణకు సహకరించండి


## మన్నె క్రిశాంక్‌కు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కంచె గచ్చిబౌలి భూముల విషయంలో నకిలీ వీడియోల ప్రసారంపై విచారణకు సహకరించాలని భారాస నేత మన్నె క్రిశాంక్ ను హైకోర్టు ఆదేశించింది. ఆయన పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల ఘటనలో నకిలీ వీడి యోలు వైరల్ చేశారని పోలీసుల ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని క్రిశాంక్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. విచారణకు సహకరించాలని ఆయనను ఆదేశించింది. కొణతం దిలీప్‌నకు నోటీసులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించి.. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

# పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలు



వార్త 2లో

# యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు–నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు.

# 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీ బిఆర్ఎస్

- టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ
- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కేసీఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

వార్త 2లో

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల

# ఆధునీకరణ

- స్లాట్ రిజిస్ట్రేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు
- తొలిదశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## కేటీఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

### బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి

### రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్

### మీడియాతో కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

## వృద్ధి రేటులో వెనకబడ్డ తెలంగాణ

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు- తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలు

### క్షేమంగానే ఉన్నాడంటూ స్పందించన చిరంజీవి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయాలపాలయ్యాడు.. అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రిలో చేర్చారు.. సింగపూర్‌లో జరిగిన ఈ ఘటనతో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసేన శ్రేణులు ఆందోళనలో ఉండగా.. పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు.. 8 ఏళ్ల మార్క్ శంకర్ ప్రస్తుతం బాగానే ఉన్నాడని తెలిపారు.. మార్క్ శంకర్ కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయని చిరంజీవి తెలిపారు. సింగపూఖలోని రివర్‌వాలీ ప్రాంతంలో వున్న టొమోటో కుకింగ్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు .. చిన్న పిల్లలకు వంటల పాఠాలు చెప్పే స్కూల్‌గా పాపులర్ అయ్యింది టొమోటో కుకింగ్ స్కూల్.. అయితే, ఉదయం ఈ స్కూల్‌లో ప్రమాదం చోటు- చేసుకుంది.. అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌తో పాటు మరో 14 మంది చిన్నారులు, నలుగురు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు.. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఇక, మన్యం పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన పర్యటనను కుదించుకుని.. హుటాహుటిన విశాఖపట్నం నుంచి సింగపూర్ బయల్దేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు..



# బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి

### దిల్‌షుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

### ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

### అప్పీల్‌ను తిరస్కరిస్తూ..

### ఉరిశిక్ష వేసిన హైకోర్టు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హద్ది, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

### టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ

### ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

### ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం

### సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు

### కేసీఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం

### మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ-డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ-ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

### స్లాట్ రిజిస్ట్రేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు

### తొలిదశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స।గషసశషు.ష।శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

## దేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసిల పట్ల వివక్ష

### బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం

### పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి

### ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో ఫూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో ఫూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.

# సన్న బియ్యం పథకం పేదల పాలిట గొప్ప వరం

**వరంగల్, అక్షిత బ్యూరో:**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమం 20 డివిజన్ కార్పొరేటర్ గుండె నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో శాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను వేణు స్వగృహంలో సన్నబియ్యం భోజన కార్యక్రమం కి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనం చేశారు సన్న బియ్యం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కొరివి పరమేశ్వర్ మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్ జన్ను రవి గోరంటల రాజు కరాటే





ప్రభాకర్ మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్ పెండ్యాల కొమురయ్య తోట బాలరాజు చాగంటి శ్రీనివాస పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృతి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో రాత్రి 9:30 గంటల ప్రాంతంలో కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృతిచెందగా స్థానికులు చూసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందికి మరియు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించరు. సిద్దిపేట డి ఆర్ ఓ పద్మ, ఎఫ్ ఎస్ ఓ రమేష్, సంఘటన స్థలానికి వచ్చి పంచనామ నిర్వహించి నెమలిని తీసుకు వెళ్లడం జరిగింది.

## కొమురవెల్లి దేవాలయ నూతన ఈవోగా ఎస్ అన్నపూర్ణ

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయ నూతన ఈవోగా ఎస్ అన్నపూర్ణ అసిస్టెంట్ కమిషనర్ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్నానంతరం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం బాధ్యతలు నిర్వహిస్తున్న అన్నపూర్ణకు కొమురవెల్లి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ బుద్ధి శ్రీనివాస్,పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

## 12న వీర హనుమాన్ విజయ యాత్ర

మిర్యాలగూడ ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల12 శనివారం సాయంత్రం 4 గంటలకు వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జరుగుతుందనీ విజయవంతం చేయాలని స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో కార్యకర్తల సమావేశంలో బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంజి సుధాకర్ నల్గొండ విభాగ్ కార్యదర్శి గార్లపాటి ఉమాకర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తల్లం వెంకన్న, కోశాధికారి, రాపర్తి శ్రీనివాస్, సత్సంగ ప్రముఖ్ నాంపల్లి రాంకుమార్ నగర కార్యదర్శి నాగయ్య సహ కారదర్శి ,మురళీకృష్ణ ఉపాధ్యక్షులు గంజి మురళి సంఘటన ప్రముఖ్ సత్యనారాయణ సహా సంఘటన ప్రముఖ సాయిలుయాదవ్ దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాక్సింగ్ రవీందర్, కార్యదర్శి వెంకటాచార్యులు పూజారి, సైదులు, గోవర్ధన్ ప్రముఖులు పాల్గొన్నారు.



## బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తుంది

### కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలతో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై స%శీ%విధాన్ గ్రామాల పాదయాత్రలో భాగంగా మంగళవారం పోసాన్ పల్లి మరియు గురువన్నపేట గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ మహాత్మా గాంధీ రాజ్యాంగాన్ని చేత పట్టుకుని పాదయాత్రలో పర్యటించారు. పాదయాత్ర చేస్తూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సమూలంగా నిర్మూలించే ఆలోచనలతో బిజెపి పార్టీ చేస్తున్న దుష్ట పన్నాగాలను తిప్పి కొట్టడానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకుమండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమరవెల్లి మండలంలోని గురువన్నపేట మరియు పోసానిపల్లి గ్రామాలలో ఈరోజు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా పాటుపడాలని గ్రామాలలోని వాడవాడలా తిరుగుతూ ప్రజలకు రాజ్యాంగ ప్రాముఖ్యతను మరియు లౌకికవాద రాజ్య ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మరియు పోసాన్ పల్లి గ్రామంలో వడ్ల మార్కెట్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కృష్ణ, వివిధ గ్రామ






శాఖ అధ్యక్షులు నరసింహులు, చంద్రం,పుట్ట నరసింహులు, శ్రీకాంత్, మండలఉపాధ్యక్షులు శ్రీనివాస్, శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్, మండల కార్యదర్శులు వెంకీ కనకయ్య, రమేష్,బిక్షపతి, లింగం, మల్లేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రవి, ప్రభాకర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్పుల కృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షుడు బుడిగె అశోక్, కొమరవెల్లి పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు, ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బూరుగు గణేష్ గౌడ్, మరియు మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఏర్పుల రాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి రేష్మ, కార్యదర్శి సుమలత, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు మహిళా అధ్యక్షులు మహిళా నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు, పాల్గొనడం జరిగింది.

## బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠినంగా వ్యవహరిస్తాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్‌లి హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహరంలో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడించారు.




## గంజాయి క్రయ విక్రయాలకు పాల్పడుతున్న యువకుల అరెస్టు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగొలు సేవించిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెలఫోన్, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాల్ పల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ(25), కోటగిరి రోహిత్(25)లు సులభంగా డబ్బు సంపాదించానికున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద నిందితులు ఆర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున తన వద్ద వున్న గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం మేరకు మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితుడిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి వి[ియించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి,ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, ఆడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టెబుల్ అనిల్,సతీష్,కిరణ్‌లను ఏసిపి అభినందించారు.

## మియాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...

### పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయంలో రాచమల్ల ఓం ప్రకాశ్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున ఆంజనేయ స్వామి వారికి 108 కలశాల తో అభిషేకం, సింధూర అలంకరణ, తమలపాకు పూజ, మంత్ర పుష్పం, అర్చన నివేదన, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం చెందిన సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, రాచమల్ల కృష్ణ గౌడ్, బాలకృష్ణ, తాండ్ర రాంచందర్ గౌడ్, శ్రీనివాస్ ముధిరాజ్, మహేందర్ ముదిరాజ్ , నరేందర్, మనీ, విజయ్ ముదిరాజ్ ,కుమార్, ప్రవీణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, రాంబాబు, యలమంచి ఉదయ్ కిరణ్, మరియు బృందం సభ్యులు వినోద్, వంశీ, సింహాచలం, బాలు, పవన్, పాల్గొన్నారు.

## ఘనంగా మాలతి - మల్లేశం గౌడ్ పెళ్లి రోజు వేడుకలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సీనియర్ రిపోర్టర్ కొండ మల్లేష్ గౌడ్ - మాలతిల 21వ పెళ్లిరోజు వేడుకలు హైదరాబాద్ నాగోల్ లో కన్సిటో మైండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ లో సీ.ఈ.ఓ అండ్ ఫౌండర్ అంతటి చాణిక్య మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టగూరి ప్రసాద్ బాబు,కొండ శ్రీనివాస్ గౌడ్,కొండ సంతోష్ కుమార్ గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్,కొండ కాటంరాజు గౌడ్, కొండ నరేందర్ గౌడ్,బొడ్డు పెళ్లి సాలయ్య, కొండ రాఘవేంద్ర గౌడ్, బొడ్డుపల్లి మహేష్, పబ్బతి చింటూ, కొండ వెంకటేశం, కొండ సాయినాథ్, అంతటి నందు, కొండ శశికాంత్, బొడ్డుపల్లి భాను పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?

**రష్యాపై యూరప్ దేశాలు యుద్ధానికి తలపడే ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రస్తుతం ఒక చిక్కు సమస్యగా కనిపిస్తోంది. రష్యా యూరప్‌ను ఆక్రమించుకునే దురుద్దేశ్యంతో వ్యవహరిస్తోందంటూ యూరప్ దేశాలు పదే పదే చేస్తున్న ప్రచారం బొత్తిగా అర్థం లేనిది. గతంలో అమెరికా గోర్బచేవ్‌కు ఇచ్చిన హామీ ప్రకారం నాటో తూర్పు దిశగా (రష్యా వైపుగా) విస్తరించేందుకు పూనుకోకూడదు. కాని, ఆ హామీని ఉల్లంఘించి రష్యాను రెచ్చగొట్టింది నాటో సభ్య దేశాలే. ప్రత్యేకించి అమెరికా, బ్రిటన్ పూనుకుని రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మిన్స్క్‌లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని భగం చేశాయి.**



ఆ ఒప్పందం గనుక అమలులోకి వచ్చి వుంటే అసలు యుద్ధమే జరిగేది కాదు. రష్యాను ఎలాగైనా లొంగదీసుకుని అక్కడ ఉన్న సహజ వనరుల మీద తన పెత్తనాన్ని చెలాయించాలన్నదే నాటో దేశాల లక్ష్యం. బోరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్షుడిగా ఉన్న స్వల్ప కాలంలో పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు రష్యాను తమ పెత్తనం కిందకు తెచ్చుకోవచ్చునన్న కలలు కన్నారు. కాని ఆ కల ఎక్కువ కాలం నిలవలేదు. కాని వాళ్ళ ఆశలు మాత్రం అలానే ఉన్నాయి. అందుకే ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సోవియట్ యూనియన్ యూరప్‌ను ఆక్రమించు కుంటుందంటూ సాగించిన తప్పుడు ప్రచారాన్నే మళ్ళీ ఇప్పుడు తలకెత్తుకున్నారు. అర్థం పర్థం లేని ఈ ఎత్తుగడ పైకి చూస్తే చిన్నపిల్లలాటలా కూడా అనిపిస్తోంది.అయితే ఇక్కడో ప్రశ్న తలెత్తుతుంది. ఒకపక్క అమెరికా ఎలాగైనా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలన్న పట్టుదలతో ఉంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంలోనే అంతర్లీనంగా రష్యా ఎటువంటి దురాక్రమణకూ పాల్పడలేదని అంగీకరించినట్టైంది. అయినప్పటికీ, యూరప్ ఇంకా 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ఎందుకు కొనసాగిస్తోంది? ఈ ప్రశ్న ముఖ్యంగా జర్మనీ విషయంలో బాగా వర్తిస్తుంది. రష్యాపై ఆంక్షలు విధించిన కారణంగా గణనీయంగా నష్టపోయిన దేశం జర్మనీయే. అంతవరకూ చౌకగా లభిస్తున్న రష్యన్ ముడిచమురు బదులు ఖరీదైన అమెరికన్ ముడిచమురును కొనవలసి వచ్చింది. దాని ఫలితంగా జర్మనీలో ఉత్పత్తి ఖర్చు బాగా పెరిగిపోయింది. దాంతో పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాలను వేరే దేశాలకు తరలించడం ప్రారంభించారు. ఆ విధంగా జర్మనీలో పరిశ్రమలు మూతబడడంతో బాటు, అక్కడి ప్రజల జీవన వ్యయం కూడా బాగా పెరిగిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం గనుక ముగిసిపోతే దాని వలన జర్మనీకి తక్కిన దేశాల కన్నా ఎక్కువగా ఊరట లభిస్తుంది. దాని ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. అయినప్పటికీ జర్మనీ ఇంకా రష్యా మీద యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?ఈ పరిణామాలను బట్టి సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం, పోటీ మళ్ళీ తీవ్రం అవుతున్నట్టు నిర్ధారణకు రాకూడదు. ఆ యా బడా పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాల మధ్య శత్రుత్వం నెలకొని వుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం పెరగడానికి దారి తీస్తుంది. కాని ఇక్కడ అటువంటి శత్రుత్వం లేదు. రష్యా ఎడల అనుసరించవలసిన వైఖరి విషయంలో వేరు వేరు దృక్పధాలు ఉన్నాయి. అంతే. లెనిన్ వివరించినట్టు, బడా పెట్టుబడిదారీ కూటములు వివిధ భౌగోళిక ప్రాంతాలపై ఆధిపత్యం కలిగివుండిన కాలంలో వాటి మధ్య శత్రుత్వం తలెత్తే అవకాశం ఉంటుంది. కాని ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టిన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతోంది. అందుచేత సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం చడీ చప్పుడూ లేకుండా ఉంటుంది. పైగా ఇప్పుడు జర్మనీ గాని, తక్కిన యూరోపియన్ దేశాలు గాని రష్యాతో శాంతి సంధి కుదుర్చుకోవడం తప్ప ఘర్షణను కొనసాగించడం వలన ఎటువంటి ప్రయోజనాలూ పొందలేవు. పైగా, ఎంతకాలంపాటు ప్రస్తుత యుద్ధం కొనసాగినా, దాని ద్వారా రష్యాను ఓడించడం ఏ విధంగానూ సాధ్యం కాదు.అయితే ఇక్కడ ఒక వాదనను చేయవచ్చు. అమెరికా రక్షణ ఛత్రం నీడలో ఇంతవరకూ ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింది. ఇప్పుడు అమెరికా పక్కకు తప్పుకుంటానని అంటోంది. అట్టి పరిస్థితిలో ఆ యుద్ధాన్ని కొనసాగించడానికి యూరప్ దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచడం అవసరమే కదా. అలా చేయకపోతే, రేపొద్దున ఎటువంటి సంధి కుదిరినా, అందులో యూరప్ దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడం సాధ్యం కాదు. అలా రక్షణ వ్యయం పెంచాలంటే సంక్షేమ చర్యల మీద చేసే ఖర్చు తగ్గించి ఆ మేరకు రక్షణ వ్యయాన్ని పెంచాలి. అప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. ఆ ప్రజలకు సర్దిచెప్పి తమ చర్యను సమర్ధించుకోడానికి 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు.అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భారీ ద్రవ్య లోటును ఆమోదించదు. అటువంటి లోటు వలన ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయని, పెట్టుబడిదారీ స్వేచ్ఛకు భారీ ద్రవ్య లోటు ఆటంకం అని అది భావిస్తుంది. అయితే ఒక పొరుగు దేశం నుండి ప్రమాదం ముంచుకొస్తోందన్నప్పుడు ఇటువంటి అభ్యంతరానికి అంతగా బలం ఉండదు. పైగా యుద్ధ ప్రయత్నాలు కూడా ఆర్థిక కార్యకలాపాలను, ఉపాధిని పెంచుతాయి. అందుచేత ద్రవ్యలోటు పెంచడానికి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి గల అభ్యంతరాన్ని పక్కకు పెట్టవచ్చు. తాజాగా జర్మనీ తన రాజ్యాంగాన్ని సవరించి ప్రభుత్వ రుణ పరిమితిని పెంచుకోడానికి చట్టం చేసింది. యుద్ధ ప్రమాదం రష్యా నుండి పొంచి వుందని ప్రచారం చేయడం ద్వారా సంక్షేమ చర్యలకు కోతలు పడినందువలన ప్రజల్లో తలెత్తే వ్యతిరేకతను కూడా చల్లార్చవచ్చు.అయితే ఈ వాదన కొంతవరకూ సమంజసంగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా వివరించడానికి ఇది సరిపోదు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్వే ధోరణి యూరోపియన్ దేశాలలో ట్రంప్ అధికారంలోకి రావడానికి మునుపే తలెత్తింది. పచ్చి మితవాద, నయా ఫాసిస్టు రాజకీయ కూటములలో కన్నా, మధ్యేవాద ఉదార బూర్జువా కూటములే ఎక్కువగా ఈ రష్యన్ ప్రమాదం గురించి చాలా బలంగా ప్రచారం చేస్తున్నాయి. ఉదాహరణకు జర్మనీ లోని పచ్చి మితవాద పార్టీ ఎఎఫ్‌డి జర్మనీని మరింత సైనికీకరణ చేయడానికి గాని, అణ్వాయుధాలను సమకూర్చుకోడానికి కాని వ్యతిరేకించదు. బలంగానే సమర్థిస్తుంది, కాని ఆ పార్టీ కన్నా ఎక్కువగా ఇప్పుడు అక్కడ అధికారంలో ఉన్న సోషల్ డెమొక్రాట్లు, ఫ్రీ డెమొక్రాట్లు, గ్రీన్స్ లేదా ఇటీవల విజయాలు సాధించిన క్రిస్టియన్ డెమొక్రాట్-క్రిస్టియన్ సోషల్ యూనియన్ కూటమి ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఎక్కువగా రెచ్చిపోతున్నాయి. ఇటలీ లోని నయా ఫాసిస్టు మెలనీ కాని, హంగరీ లోని నయా ఫాసిస్టు ఓర్బన్ కాని ఈ విషయంలో అంతగా రెచ్చిపోవడం లేదు.దీనిని బట్టి ఒక నిర్ధారణకు రావచ్చు. నయా ఫాసిస్టు రాజకీయ శక్తులు ఆర్థిక సంక్షోభ సమయంలో బడా పెట్టుబడి ఆధిపత్యాన్ని నిలబెట్టడం కోసం ఏదో ఒక 'అంతర్గత' శత్రువును సృష్టించి (ఏదో ఒక మైనారిటీ తెగకు గాని మైనారిటీ మతానికి గాని చెందిన సమూహాన్ని) ప్రజలలో ఆ శత్రువు పట్ల విద్వేష భావాన్ని రెచ్చగొట్టి వారి దృష్టిని ఆ వైపు మళ్ళిస్తాయి. తద్వారా జీవన సమస్యల నుండి, నిరుద్యోగం వంటి సవాళ్ళ నుండి వారి దృష్టిని తప్పిస్తాయి. అదే మధ్యేవాద ఉదార బూర్జువా రాజకీయ శక్తులు 'బాహ్య శత్రువు' వైపు ప్రజల దృష్టిని మళ్ళిస్తాయి. ఇప్పుడు యూరప్‌లో రష్యాను అటువంటి బాహ్య శత్రువుగా చిత్రిస్తున్నది అందుకే.ఇది ఈ మధ్య తలెత్తిన ఒక కొత్త ధోరణిగా భావించవచ్చు.

## ఎర్లీ బర్డ్ 5% రిబేట్ పథకం.

### పురపాలకలో అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.కమిషనర్..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధిలో ఎర్లీ బర్డ్ 5% రిబేట్ పథకం. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. సి డి ఎం ఏ ఆదేశాలు ప్రకారం మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లో భాగంగా ప్రవేశపెట్టిన ఎర్లీ బర్డ్ 5% రిబేట్ పథకం ను ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ లో భాగంగా బౌరంపేట్ వార్డు నందు వైజాగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ 11,45,214/ చెల్లించినారు, బహదూర్ పల్లి వార్డ్ నందు ఆహ్లాద కంపెనీ వారు 4,59,564/, గౌరీ ఆశ్రమం 1,16,000/ చెల్లించినారు, దొమ్మర పోచంపల్లి నందు వెల్కమ్ కంపెనీవారు 3,53,958/ చెల్లించినారు, ఈ సదవకాశం ఏప్రిల్ 30వ తారీకు వరకు ఉంటుందని గృహ యాజమాను దారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జి. ప్రభాకర్, బిల్ కలెక్టర్స్ , వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు..

## చేర్యాల బిజెపి మండల కమిటీ నియామకం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆదేశాల మేరకు ఈనెల ఏప్రిల్ 14 న జరగబోయే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను చేర్యాల మండలంలో ఘనంగా నిర్వహించేందుకు, బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో మండల కమిటీనీ నియమించడం జరిగింది. మండల కన్వీనర్ గా కుర్రారం బాల్ నర్సయ్య , కో కన్వీనర్ గా పొన్నబోయిన అనిల్ కుమార్ ని నియమించడం జరిగింది.





## ఇందిరా క్రాంతి పథకం, మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల పరిధిలో మాలిపురం, వెలిశాల, కొక్య నాయక్ తండా గ్రామలలో మెప్మా, ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని తెలిపారు. పండిన ప్రతి గింజల్లో రైతుల చెమట చుక్కలు ఉంటాయని గుర్తు చేసి, దళారుల చేతులో రైతులు మోసపోవద్దని సూచించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, ఎమ్మార్వో హరి ప్రసాద్, ఏపీఎం మధుసూదన్,మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మార్కెట్ డైరెక్టర్ చెరకు వేణు రావు, ఐదవ వార్డు ఇన్చార్జి సుధాకర్, రాము గౌడ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ కిష్టు నాయక్, తిరుమణి యాదగిరి, వీరు నాయక్, సుధాకర్ నాయక్, దుప్పటి మల్లయ్య, కుంబ్బం సతీష్ గౌడ్, నాయిని కృష్ణ, దుప్పల్లి అబ్బాస్, మహిళా సంఘాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజక సత్రం అభివృద్ధికి సహకరించాలి

### మట్టపల్లి రజక సత్రం కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి రజక కులస్తులందరు సహకారం అందించాలని కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. మంగళవారం మట్టపల్లి రజక సత్ర కమిటీ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మట్టపల్లి రజక సత్ర కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య మాట్లాడుతూ... మే నెలలో జరగబోయే మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని మట్టపల్లి రజక సత్రంలో అన్నదాన కార్యక్రమ నిర్వహణ, సత్రం అభివృద్ధి అంశాలు, మట్టపల్లి రజక సత్రం అభివృద్ధికి పలు సూచనలు చేశారు. కమిటీకి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు మట్టపల్లి రజక సత్రం అన్నదాన ఏర్పాట్ల కోసం చందాల పేరిట వసూళ్లకు పాల్పడుతున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చిందని సత్రం అభివృద్ధికి దోహదపడే దాతలు అటువంటి వ్యక్తులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. రజక సత్రం అభివృద్ధికి బీసీ కార్పొరేషన్ నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి మట్టపల్లి రజక సత్రం కమిటీకి సహాయపడాలని కోరనున్నట్లు తెలిపారు. రజక సత్రం అభివృద్ధికి రజక కులస్తులందరు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటీ గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, కోశాధికారి దగ్గి గురువర్మ, పొనుగోటి కోటయ్య, పొనుగోటి రంగా, చిత్తలూరి సునీత, ఇందిరాల కళమ్మ, జయమ్మ, జూపల్లి శ్రీనివాస్, కోమరాజు నాగయ్య, వడ్లానపు శ్రీను, గూడెపు నాగలింగం, కోమరాజు అంజయ్య, సట్టు ఎల్లయ్య ఉల్లెందుల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## కోల్‌కతాపై లఖ్‌నవూ విజయం

**4 పరుగుల తేడాతో గెలుపు**

ఐపీఎల్ 18వ సీజన్?లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్‌కతా విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. నైట్?రైడర్స్? ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) శుభారంభం చేసినా ఆ తర్వాత ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్? ఆడాడు. వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్? ఆడాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) పరుగుల సునామీ సృష్టించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది.కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆచితూచి ఆడిన ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్.. తెలివిగా బ్యాటింగ్ చేశారు. టైట్ బౌలింగ్‌ను గౌరవించిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించింది. పవర్ ప్లేలో స్పెన్సర్ జాన్సన్‌పై ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఆచితూచి ఆడింది. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 56 పరుగులే చేసింది. ఆ తర్వాత కూడా వరుణ్‌ను గౌరవించిన ఈ ఇద్దరూ మిగతా బౌలర్లపై విరుచుకుపడ్డారు. హాఫ్ సెంచరీ ముంగిట మార్క్‌రమ్(47)ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్‌లో కవర్స్ దిశగా బౌండరీ బాదిన మిచెల్ మార్ష్.. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన అతను స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. భారీ సిక్స్‌లు బాదాడు. అతనికి తోడుగా నికోలస్ పూరన్ కూడా చెలరేగడంతో లక్నో స్కోర్ బోర్డు పరుగెత్తింది. సెంచరీ దిశగా సాగిన మిచెల్ మార్ష్‌ను రస్సెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మార్ష్ ఔటైనా.. పూరన్ తన దూకుడు కొనసాగించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్స్ బాది 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో 0,4,6,4, 6తో 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్లు కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో లక్నో 238 పరుగులకే పరిమితమైంది.

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం వ్యతిరేకం

**జాతీయ నేతలపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల కుట్రలు**

**మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి**

**పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు**

**కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం**

**అహ్మదాబాద్, అక్షిత ప్రతినిధి :**



సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ– పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా– ఆర్‌ఎస్‌ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్య్ర సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ పాల్గొన్నారు.



# బ్లాక్ మండే.. ట్రంప్

**సృష్టించిన బీభత్సానికి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు**

**వెంటాడిన వాణిజ్య యుద్ధం, ఆర్థిక మందగమనం భయాలు**

**భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా భీకర నష్టాల్లో సూచీలు**

**14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద**

**ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు క్షీణత**

**ఇంట్రా–డేలో 3,940.. 1,161 పాయింట్లు పతనం**

**రూ.14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద**

**ఒకానొక దశలో రూ.20.16 లక్షల కోట్లు ఆవిరి**

**మెటల్, రియల్టీ, కమోడిటీ, ఇండస్ట్రియల్ షేర్లు కుదేలు**

**అక్షిత ప్రతినిధి :**

స్టాక్ మార్కెట్లలో నష్టాలు ఏరులై పారాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరతీసిన ప్రతీకార సుంకాలు.. సోమవారం భారత్‌సహా ప్రధాన ఆసియా దేశాల మార్కెట్లను బలితీసుకున్నాయి. ఇప్పటికే ఐరోపా, అమెరికా మార్కెట్లు టారిఫ్‌ల దెబ్బకు కుదేలైపోగా.. వరుస నష్టాలతో మదుపరులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. అగ్రరాజ్యం దూకుడుకు దీటుగా చైనా, మరికొన్ని దేశాలు స్పందిస్తున్నాయి. దీంతో ఈక్విటీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు పతనమైపోయాయి. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా అన్ని రంగాల షేర్లు నష్టాలకే పరిమితమైపోయాయి.ట్రంప్ దూకుడుకు దీటుగా చైనా, మరికొన్ని దేశాలు స్పందిస్తున్నాయి. దీంతో స్టాక్ మార్కెట్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఫలితంగా అమెరికా, ఆసియా, ఐరోపా సూచీల్లో భారీ అలజడే నెలకొంటున్నది. వాణిజ్య యుద్ధం భయాల నడుమ మదుపరులు అమ్మకాలకు తెగబడుతున్నారు. సోమవారం భారతీయ సూచీలు భీకర నష్టాలను చవిచూడగా.. ఈ ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు పతనమైపోయాయి. మదుపరుల సంపద కూడా లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భీకర నష్టాలను చవిచూశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సృష్టించిన టారిఫ్ ప్రకంపనలు యావత్తు ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఈ ప్రభావం భారతీయ సూచీలపైనా పడింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 2,226.79 పాయింట్లు లేదా 2.95 శాతం నష్టపోయి 73,137.90 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ఆరంభంలోనైతే ఏకంగా 3,939.68 పాయింట్లు (5.22 శాతం) కోల్పోవడం గమనార్హం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ కూడా 742.85 పాయింట్లు లేదా 3.24 శాతం పడిపోయి 22,161.60 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 1,160.80 పాయింట్లు (5.06 శాతం) క్షీణించింది. దీంతో గత ఏడాది జూన్ 4 (10 నెలలు) తర్వాత ఈ స్థాయిలో సూచీలు కుదేలవడం ఇదే తొలిసారైంది.ఉదయం ఆరంభం నుంచే భారీ నష్టాల్లో కదలాడిన సూచీలు.. ఏ దశలోనూ లాభాల్లోకి రాలేకపోయాయి. అయితే సమయం గడుస్తున్నకొద్దీ నష్టాల తీవ్రత మాత్రం తగ్గింది. కాగా, ఈ నెల 2న ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలను ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే దీనికి బదులిస్తూ చైనా కూడా దీటుగా స్పందించింది. దీంతో ఆర్థిక మందగమనం భయాలు ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌ను హీటెక్కించాయి. ఇదే సమయంలో ఇన్వెస్టర్లను ట్రేడ్‌వార్ భయాలూ చుట్టుముట్టాయి. అలా చెలరేగిన అమ్మకాల ఒత్తిడే మండే మార్కెట్లను ముంచేసింది.

## ఏడాది కనిష్ఠానికి 775 సూచీలు


టారిఫ్‌ల దెబ్బకు దేశీయ స్టాక్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. 775 షేర్లు అయితే ఏడాది కనిష్ఠానికి జారుకున్నాయి. వీటిలో దేశీయ అగ్రగామి సంస్థయైన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా ఉన్నది. ఇంట్రాడేలో ఏడాది కనిష్ఠ స్థాయి రూ.1,115.55కి పడిపోయిన ఆర్ఐఎల్ షేరు చివరకు 4.13 శాతం నష్టంతో రూ.1,155 వద్ద ముగిసింది. అలాగే టీసీఎస్ 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.3,060.25కి జారుకోగా, ఇన్ఫోసిస్ షేరుకూడా రూ.1,307.10కి పడిపోయింది. వీటితోపాటు లార్సెన్ అండ్ టుబ్రో, టాటా గ్రూపునకు చెందిన టైటాన్, టాటా మోటర్స్ షేర్లు భారీగా నష్టపోవడంతో వీటి మార్కెట్ విలువ రూ.41.81 లక్షల కోట్లు ఆవిరైంది. అయినప్పటికీ 59 కంపెనీల షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకోవడం విశేషం.

## స్వయంగా చేసుకున్న గాయాలు: జైరాం రమేశ్

స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ విమర్శించింది. మార్కెట్లు నష్టపోవటం చూసి తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ అన్నారు. ఆర్థిక వ్యవస్థల పతనం.. స్వయంగా చేసుకున్న గాయాలుగా ఆయన అభివర్ణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీ చర్యల కారణంగా మార్కెట్లు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నాయని ఆరోపించారు. టారిఫ్‌లకు తగ్గట్టుగానే మార్కెట్లు స్పందిస్తున్నాయని అన్నారు. 'ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ మంచి స్నేహితులుగా అభివర్ణించటంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే.. ఇద్దరూ తమ ఆర్థిక వ్యవస్థలు పతనం కావడానికి స్వయంగా సమస్యలు సృష్టించుకోవటంలో నిపుణులు.

## చేదుగా ఉన్నా మందు వేసుకోవాల్సిందే: ట్రంప్

వ్యాధి నయం కావాలంటే మందు చేదుగా ఉన్నప్పటికీ, తీసుకోవలిసిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆయన ఇటీవల వివిధ దేశాల దిగుమతులపై సుంకాలను విధించడంతో అమెరికా సహా ప్రపంచ దేశాల మార్కెట్లు కుదేలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యలోటు గాడిలో పడే వరకు సుంకాలను తగ్గించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ మార్కెట్ల పతనాన్ని తాను కోరుకోలేదని, భారీ అమ్మకాల గురించి ఆందోళనకు గురికావడం లేదని చెప్పారు. తాను ఐరోపా, ఆసియా దేశాల అధినేతలతో చర్చించానని, ఇప్పుడు వారంతా అమెరికాతో ఒప్పందాల కోసం ఆత్రుతపడుతున్నారని తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## లాభాల్లో ఆసియా స్టాక్ మార్కెట్లు.. 5శాతం పెరిగిన నిక్కీ..!

**అక్షిత ప్రతినిధి :**

టారిఫ్ యుద్ధం మధ్య ప్రపంచవ్యాప్తంగా సోమవారం మార్కెట్లు భారీగా నష్టపోయాయి. అయితే, ఒక రోజులోనే మార్కెట్లలో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ఆసియా మార్కెట్లు మంగళవారం మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. జపాన్ నిక్కీ 225 స్టాక్ ఇండెక్స్ నిన్న 8శాతం పడిపోగా.. మంగళవారం 5.5శాతం పెరుగుదలను నమోదు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక దేశాలపై ప్రతీకార సుంకాల ప్రకటించిన విషయం తెలిసిందే. సుంకాలపై వెనక్కి తగ్గేది లేదని ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో యూఎస్ మార్కెట్లు సహా ఆసియా మార్కెట్లన్నీ దారుణంగా పడిపోయాయి. జపాన్ టోక్యోలో మార్కెట్ మంగళవారం ప్రారంభమైన అరగంట తర్వాత.. నిక్కీ 225 పాయింట్లు పెరిగి 32,819.08 పాయింట్లకు చేరుకుంది. దక్షిణ కొరియా కోస్పి సైతం 2 శాతం పెరిగింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మార్కెట్లు సైతం లాభాల్లో మొదలవడం విశేషం.సోమవారం ఆసియా మార్కెట్లు ప్రారంభంలోనే భారీగా పడిపోయాయి. హాంకాంగ్ స్టాక్‌లు 13.2శాతం క్షీణించాయి. 1997 ఆసియా ఆర్థిక సంక్షోభం తర్వాత సోమవారం మార్కెట్‌కు బ్లాక్ మండేగా నిలిచింది. సోమవారం ఎస్‌ఎండ్‌పీ 500 0.2శాతం పడిపోయింది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 349 పాయింట్లు పతనమైంది. నాస్‌డాక్ కాంపోజిట్ 0.1శాతం లాభపడింది. మూడు సూచీలు భారీ నష్టాల్లోనే మొదలయ్యాయి. ప్రపంచంలోని ఇతర మార్కెట్లతో పతనంతో.. డౌ జోన్స్ 1,700 పాయింట్లు పడిపోయింది. ఆ తర్వాత దాదాపు 900 పాయింట్లు లాభపడింది. ఎస్అండ్‌పీ 500 4.7శాతం నష్టాల నుంచి లాభాల్లోకి దూసుకెళ్లింది. చాలా సంవత్సరాల తర్వాత నష్టాల నుంచి లాభాల్లోకి చేరుకోవడం విశేషం.

## పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల మండల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని డిమాండ్ చేశారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీ నీ అన్ని కుటుంబాలకు వర్తింపచేయడం లేదని సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చేర్యాల, కొమరవెల్లి మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, ముస్త్యాల ప్రభాకర్, రేపాక కుమార్, బోయిని మల్లేశం, స్వర్గం శ్రీకాంత్, దాసరి బాలస్వామి, యాడారం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి మాసోత్సవాలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కు ఆహ్వానం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ నందు ఈ నెల 10న నుండి మహనీయుల జయంతి మాసోత్సవాలను పురస్కరించుకొని వీరనారిమణుల ఆశయ సాధన సమితి సభ్యులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ను ఆహ్వానించారు. మహిళలు విద్యా చట్టాలు మరియు పరిష్కార మార్గాలు అనే అంశం పై సదస్సు స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ విచ్చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్ఎల్ఎఫ్ నిధులు దుర్వినియోగం



**మిర్యాలగూడ ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ 32వార్డులోని స్లం లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్) అధ్యక్షులు కె. రమా సభ్యుల 6లక్షల రూపాయల దుర్వినియోగం చేసినట్టు సభ్యులు సుమారు 50 మంది మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కు ఫిర్యాదు చేశారు. ఎస్ఎల్ఎఫ్ లో సుమారు 17 స్వయం సహాయక సంఘాలున్నాయని వారు పేర్కొన్నారు. పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్ఎల్ఎఫ్ ఖాతా ప్రారంభించారని వారు తెలిపారు. 4 సంవత్సరాలుగా సంఘాల సభ్యులు సుమారు 6 లక్షల రూపాయలు పొదుపు చేసి ఇవ్వగా బ్యాంకు రుణాల కోసం బ్యాంకు రమ్మంటే ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు రమా రావడం లేదని, లెక్కలు చూపడం లేదని ఆరోపించారు. 17 సంఘాల సమావేశం ఏర్పాటు చేసి రమన్న రాలేదని పైగా దూషించిందని వారు పేర్కొన్నారు. అలగా జనంతో మాట్లాడను అంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. సభ్యుల పొదుపు సొమ్ము 6లక్షల రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మెప్మా టీఎంసి పి. బక్కయ్యను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో షరీఫా, సల్మా, ఆసియా, నసీమా, చాంద్ సుల్తానా, ఆశా లున్నారు.

## న్యాయవాదిపై దాడి నిరసిస్తూ ర్యాలీ

మిర్యాలగూడ ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :

హైద్రాబాద్ లో న్యాయవాది ముజ్తబాపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా మంగళవారం కోర్టుల విధులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో న్యాయవాదులు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి రామకృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి. ఇబ్రహీం, కార్యదర్శి ఎస్.వేలాద్రి, పవన్ కుమార్ . గూడూరు శ్రీనివాస్ రావు, నేతి సత్యనారాయణ ,లింగంపల్లి శ్రీనివాస్, విజయసారథి, కొంకా వెంకన్న, భాస్కర్, డీ.రవి నాయక్, వెంకట్ రెడ్డి ఖండించారు. ఇలాంటీ సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.



# 13న ట్యాంక్ బండ్‌పై వక్ఫ్ మార్చ్

## కాంగ్రెస్ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ ఖాలీద్ సైఫుల్లాహ్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :**

వక్ఫ్ చట్ట సవరణకు నిరసనగా ఈనెల 13న హైదరాబాదు ట్యాంక్ బండ్ పై జరిగే వక్ఫ్ మార్చ్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ ఖలీద్ సైఫుల్లాహ్ కోరారు మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని, కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకరిస్తూ ప్ల కార్డులను ప్రదర్శించారు. అంతకముందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించిందని ఆరోపించారు. దేశంలో మెజార్టీ ప్రజలు ఈ చట్టసవరణను వ్యతిరేకిస్తున్న పార్లమెంట్లో తమకు మెజార్టీ ఉందని బిల్లును పాస్ చేసుకున్నారని విమర్శించారు బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చివరి వరకు పోరాటం చేసిందని మెజార్టీ లేకపోవడంతో బిల్లు పాసయిందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. బిల్లు రద్దు కోసం న్యాయస్థానం ద్వారా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ముస్లిం మైనార్టీల అభిప్రాయాలు తెలుసుకోకుండానే బిల్లు పాస్ చేసుకున్నారని దీనిపై మెజార్టీ హిందువులు కూడా వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం కావాలని ముస్లింలకు సంబంధించిన ఆస్తులను కాజేసేందుకు కుట్ర పన్నినదని ఆరోపించారు. వక్ఫ్ బిల్లు అందరి సమస్యని దీనిపై కుల మతాలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బిల్లు అమలు కాకుండా పోరాటాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 13న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై పెద్ద ఎత్తున వక్ఫ్ మార్చ్ నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున ముస్లింలు తరలిరావాలని ముఖ్యంగా మిర్యాలగూడ నియోజవర్గం నుండి ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి మార్చ్ ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సిరాజుద్దీన్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు ఎం ఏ అరిఫ్, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, సల్మాన్, జానీ, ఎంఏ.సమీఖాద్రీ, ఎండి.మోహ్సిన్ పాల్గొన్నారు.

# అర్హులకు భూములిచ్చేందుకు అసైన్మెంట్ కమిటీ గ్రీన్ సిగ్నల్

**మిర్యాలగూడ ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తిరుమలగిరి సాగర్ మండలంను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా తిరుమలగిరి సాగర్ మండలంలో గల గ్రామాలలో రెవెన్యూ, సర్వే సిబ్బంది ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేశారు.ఎంజాయ్ మెంట్ సర్వే చేసి గ్రామాల వారీగా అర్హులను గుర్తించారు. అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయాలని సదుద్దేశంతో సబ్ కలెక్టరేట్ లో అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు.కమిటీలో భాగంగా నేడు అసైన్ మెంట్ కమిటీ చైర్మన్ అయిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్రెడ్డి, కన్వీనర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, సభ్యులు, ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఎ వై.శేఖర్ రెడ్డి హాజరయ్యారు.అసైన్ మెంట్ కమిటీలో తిరుమలగిరి సాగర్ మండలంలోని 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూములలో కాస్తు ఖబ్జాలో ఉండి సేద్యం చేస్తు అర్హత కలిగిన



సుమారు 4,500 మందికి సుమారు 4,000 ఎకరాలకు లావుని పట్టాలు జారీ చేయుటకు గాను ఆమోదించారు. త్వరలో అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయడం జరుగుతుందనీ జయవీర్ రెడ్డి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇంతవరకు ధరణిలో నమోదు కానటువంటి పరేడ్,



ఉడాఫా నెంబర్లను కూడా గుర్తించి ఆన్ లైన్ కి తీసుకురావడం జరిగిందని సబ్ కలెక్టర్ అమిత్ తెలిపారు.సమావేశంలో తిరుమలగిరి సాగర్ మండల తహశీల్దార్ పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు, డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఫూలే జయంతి వేడుకలు చేపట్టాలి





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్షిత ప్రతినిధి :**

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 11న నిర్వహించనున్న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల ఏర్పాట్ల విషయమై బిసి సంఘాలు ,ఎస్సీ, ఎస్టీ ,ప్రజా సంఘాలు, తదితర సంఘాల ప్రతినిధులు, అధికారులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వేడుకల మాదిరిగానే జ్యోతిబాపూలే వేడుకలను సైతం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు.వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల మాదిరిగానే మహాత్మా జ్యోతిబాపూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని, వేడుకల సందర్భంగా స్టేజిపై రిజిస్టర్డ్ సంఘాల నుండి ఒక్కొక్కరిని మాట్లాడేందుకు అనుమతించాలని, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు ఎక్కువగా కేటాయించాలని, పాఠశాల విద్యార్థులకు జ్యోతిబాపూలే చేసిన పనులను తెలిసేలా అవగాహన కల్పించాలని, విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని ,అన్ని కార్యాలయాలలో జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలు నిర్వహించాలని, బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీలకు అమలు చేసిన పథకాలపై ప్రగతి నివేదిక సమర్పించాలని, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల సందర్భంగా అవసరమైన టెంటు, డయాస్ ,కుర్చీలు,తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, వివిధ బీసీ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అన్నదానం నిర్వహించిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోత్సవాలతో హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా దాదాపు 60 మంది జతలు పాల్గొన్నారు. అనంతరం పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు మరియు సిద్దంకి ప్రభాకర్ రెడ్డి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి సంవత్సరం టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమంలో నిర్వహిస్తామని అన్నారు అంతా కలిసిమెలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అనుగ్రహం, ఆశీర్వాదం గ్రామ ప్రజల మీద ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ దంపతులు, సిద్దంకి ప్రభాకర్ రెడ్డి భక్తులకు, గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## 65 ఏళ్ల హీరోతో అలాంటి పనులా.. ఘాటు రిప్లై ఇచ్చిన హీరోయిన్

ఈ మధ్య సీనియర్ హీరోలకి సరైన జోడి దొరకడం లేదు. వారి వయస్సుకి సరిజోడు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు యంగ్ హీరోయిన్స్‌తో జట్టు కడుతున్నారు. అప్పుడు కొంత నెటిజన్ల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఆ వయస్సులో యంగ్ భామలతో రొమాంటిక్ ఏంటని తిట్టిపోస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తుండగా, ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు మాళవిక మోహనన్ తెలియజేస్తూ మాళవిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. “65 ఏళ్ల ముసలాయన.. 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణమా? ఈ ముసలి హీరోలు వారి వయసుకు తగిన పాత్రలు కాకుండా ఇలాంటి వాటిపై ఎందుకు ఆసక్తి చూపిస్తారో అని అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. అయితే ఈ కామెంట్‌పై మాళవిక మోహనన్ సీరియస్‌గా రెస్పాండ్ అయింది. సినిమాలో అతను నన్ను ప్రేమిస్తాడు అని నీకెవరైన చెప్పారా, నువ్వే ఏవో కథలు అల్లేసుకొని ఏది పడితే అది మాట్లాడుతున్నావ్.. నువ్వు ఏదో ఊహించుకొని అవతలి వారి నిందిస్తున్నావు అంటూ ఘాటుగానే బదులిచ్చింది మాళవిక. ఆ తర్వాత ఈ కామెంట్స్ డిలీట్ చేసినట్టు అర్థమవుతుంది.






## అంత మంది ముందు అలా బూతు మాట్లాడిందేంటి..

మనం పబ్లిక్‌లో మాట్లాడేటప్పుడు కాస్త ఆచితూచి మాట్లాడాల్సి ఉంటుంది. లేదంటే లేని పోని చిక్కుల్లో పడడం ఖాయం. రీసెంట్‌గా బేబి హీరోయిన్ స్టేజ్ మీద అందరి ముందు ఓ మాట మాట్లాడడంతో అందరు అవాక్కయ్యారు. బేబి చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న వైష్ణవి చైతన్య.. మొదట్లో ‘సాఫ్ట్‌వేర్ డెవలపర్’ షార్ట్ ఫిలింతో పాపులారిటీ దక్కించుకుంది. యూట్యూబ్‌లో ఇది సూపర్ హిట్ కావడంతో ఈ బ్యూటీకి సినిమా అవకాశాలు వచ్చాయి. తొలుత సైడ్ క్యారెక్టర్లలో నటించిన వైష్ణవి చైతన్య, ఆ తర్వాత 2018లో ‘టచ్ చేసి చూడు’ సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అలా వైకుంఠపురములో, వరుడు కావలెను , టక్ జగదీష్ , ‘వలిమై , ‘ప్రేమదేశం వంటి చిత్రాల్లో నటించింది .



## మా చిన్న ప్రేమను మీకందిస్తున్నాం!

పదమూడేండ్ల క్రితం ఎక్స్‌లో(అప్పట్లో ట్విటర్) ప్రొఫైల్ ఓపెన్ చేశారు సమంత. కానీ ఎందుకో కొనసాగలేకపోయారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టీవ్‌గా ఉండే సామ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్‌లలో బిజీబిజీగా ఉంటారు. ఎక్స్‌లో అకౌంట్ ఉన్నా దాన్ని పెద్దగా పట్టించుకోరు. అయితే.. తాజాగా మళ్లీ ఎక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు సామ్. 2023లో ఆమె ‘ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్’ సంస్థ స్థాపించిన విషయం తెలిసిందే. ఇప్పుడా సంస్థపై తీసిన ‘శుభం’ అనే సినిమా విడుదల కానుంది. ఈ విషయాన్ని ఎక్స్‌లో తెలుపుతూ.. ‘పెద్ద కలలతో.. మా చిన్న ప్రేమను మీకందిస్తున్నాం.. ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా. ఇది నిజంగా నాకెంతో ప్రత్యేకం. గొప్ప ప్రారంభం కూడా’ అంటూ రాసుకొచ్చారు. సామ్ ఒక్కసారిగా ఎక్స్‌లో ప్రత్యక్షమవ్వగానే ఆమె ఫాలోవర్స్ ఆనందం వెలిబుచ్చారు. ‘వెల్‌కమ్ బ్యాక్ సామ్..’, ‘క్వీన్ ఈజ్ బ్యాక్’ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఎక్స్‌లో అంత యాక్టీవ్‌గా లేకపోయినా.. సమంతకు 10.2 మిలియన్ల ఫాలోవర్స్ ఉండటం విశేషం.



## ధనుష్ హీరోగా త్రివిక్రమ్ సినిమా?

అల్లు అర్జున్, అట్లీ సినిమా ఖరారైపోయింది. ప్రకటన కూడా వచ్చేస్తున్నది. ఈ సినిమా తర్వాత త్రివిక్రమ్‌తో బన్నీ చేతులు కలుపుతారు. ప్రస్తుతం బన్నీ, అట్లీ సినిమా అంటే.. వందలకోట్ల పైమాటే. సినిమా హిట్ అయితే.. వసూళ్లు వెయ్యికోట్ల పైమాటే. దానికి తగ్గట్టే నిర్మాణానికి కూడా టైమ్ తీసుకుంటారు. ఏడాదికి పైనే ఈ సినిమా నిర్మాణం జరుగుతుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అంటే.. ఏడాదికి పైగా బన్నీ కోసం త్రివిక్రమ్ వెయిట్ చేయాల్సిందే. అందుకే.. మధ్యలో ముచ్చటగా ఓ సినిమా చేసేస్తే బాగుంటుంది కదా అని అనుకుంటున్నారట త్రివిక్రమ్.ఇటీవలే తమిళ హీరో ధనుష్‌కి ఓ కథ వినిపించారట. ఆయనక్కూడా కథ బాగా నచ్చిందని తెలుస్తున్నది. త్వరలోనే త్రివిక్రమ్, ధనుష్ సినిమా మొదలు కానున్నట్టు సమాచారం. టాలీవుడ్‌కి చెందిన ఓ భారీ నిర్మాణ సంస్థే ఈ సినిమా నిర్మిస్తుందట. ధనుష్ స్వీయ దర్శకత్వంలో నిర్మించి, నటించిన ‘ఇడ్లీ కడై’ సినిమా త్వరలో విడుదల కానుంది. అలాగే.. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఆయన నటించిన ‘కుబేర’ సినిమా సమ్మర్‌లోనే థియేటర్లలోకి రానుంది

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం:

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కాగిత రామచంద్రపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇండ్లు రాలేదని ఎవరు ఆధైర్య పడోద్దని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, కేఆర్సిపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ జెడ్పిటిసి బాణాల కవితా నాగరాజ్,మాజీ వైస్ యంపిపి బడేటి వెంకటేశ్వర్లు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్, నాగిరెడ్డి లింగారెడ్డి, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం నీలిమాగాంధీ, తుమ్మేటి అంతిరెడ్డి, బంధారపు మల్లికార్జున్,మంచి కంటి వెంకటరెడ్డి, కాసాని శివ లింగం,పాతకోట్ల నాగేశ్వరరావు,నలమాద వీరబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలకి చిక్కిన చింతలపాలెం ఎస్సై నర్రా అంతిరెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**




సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల పరిధిలోని స్టేషన్లో పూర్తి సమాచారం మేరకు ఏసీబీ దాడులు నిర్వహించగా చింతలపాలెం మండలం ఎస్సై అంతిరెడ్డి ఓ వ్యక్తి నుండి 10 వేలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాకు చెందిన వర్ల వెంకట్రావు గతంలో చింతలపాలెం మండలంలో పిడిఎస్ బియ్యం కొనుగోలు చేస్తూ గతంలో పట్టుబడ్డాడు. అయితే కేసు ఫైనల్ కు రావడంతో ఆ కేసును కొట్టి వేయాలంటే ఎస్సై 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో వెంకట్రావు 10వేలు ఒప్పుకొని నల్లగొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్ సమీపంలోని చర్చి దగ్గర 10వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండెంట్ గా పట్టుకున్నారు.ఈ కేసు పూర్తి దర్యాప్తు నాంపల్లి ,హైదరాబాద్ కోర్టు పరిధిలో విచారణ జరుగుతుందని ఏసీబీ అధికారులు జగదీష్ చందర్ ,నల్లగొండ రేంజ్ ఏసిపి డి.ఎస్.పి తెలియజేశారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకున్నపుడే ఆరోగ్యంగా ఉంటారని దుండిగల్ సెక్టార్ సూపర్వైజర్ శోభారాణి అన్నారు.మేడ్చల్ ప్రాజెక్ట్ దుండిగల్ సెక్టార్. పరదిలోని శ్రీరామ్





నగర్ అంగన్వాడి సెంటర్ లో మంగళవారం గర్భిణి స్త్రీల కు బాలింతలకు పోషణ కొరకు చిరుధాన్యాలు ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో దుండిగల్ సెక్టర్ సూపర్వైజర్ శోభారాణి అంగన్వాడీ టీచర్ ప్రేమలత గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన స్థానిక ఎమ్మార్వో హిమబిందు

**అక్షిత న్యూస్ అనంతగిరి**


మండల పరిధిలోని శాంతినగర్ అనంతగిరి అమీనాబాద్ గోల్ తండా త్రిపురవరం గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మార్వో హిమబిందు ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరను పొంది ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారుల మాయమాటలకు మోసపోవద్దని తేమశాతాన్ని పెంచుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు రైతులకు ఏ



ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్క ఐకెపి కేంద్రంలో ప్రభుత్వం నుండి ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కొండపల్లి వాసు, చుండూరు వెంకటేశ్వరరావు , వేనేపల్లి వెంకటేశ్వరరావు, దేగ కొండయ్య ముత్తినేని కోటేశ్వరరావు , బాబు నాయక్, సత్యానందం ,స్వరూప వెంకట్ రెడ్డి, కుమార్, బాబు, పాల్గొన్నారు.

# సత్వర నిర్ణయాలతో ప్రగతి

### తొలి వసంతం సక్సెస్
### సమిష్టి భాగస్వామ్యంతో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక గౌరవం
### దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం ధర్మాగ్రహం
### మున్నేరు ముంపు బాధితులకు చేయూత
### మేరీ మాత కరుణగిరి వేడుకలతో ఆధ్యాత్మిక వైభవం
### మార్గదర్శకంగా నిలిచిన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్




**ఖమ్మం , ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగి 75 ప్యారిస్ చర్చ్ లతో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిస్తూన్న ఉమ్మడి జిల్లాకు నాలుగవ బిషప్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సత్వర నిర్ణయాలతో ప్రగతి పధాన మార్గదర్శకంగా నిలుస్తున్నారు. గతేడాది ఏప్రిల్ 9న తెలుగు సంవత్సరాది రోజున బాధ్యతలు చేపట్టిన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సంవత్సర కాలంలో తనదైన విశిష్ట శైలితో సమిష్టి భాగస్వామ్యంతో ఆధ్యాత్మికత వెల్లి విరిసేలా నిర్వహిస్తున్న కృషి విజయాలను అందిస్తున్నది. 75 ప్యారిస్లలో కమిటీలతో, లేటి కమిటీలతో , యువత, మహిళలతో అందరినీ అనుసంధానం చేస్తూ ఆధ్యాత్మికత అంతర్గత ప్రతిష్టతకు కృషి చేశారు. చర్చ్ కమిటీలతో, మత గురువులతో ఎప్పటికప్పుడు సత్సంబంధాలతో విశ్వాసాల పరిరక్షణకు అంతర్గతంగా నిబద్ధతతో సేవలు అందిస్తున్నారు. దీంతోపాటు దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన ఎస్సీ హోదా కల్పన కోసం ధర్మాగ్రహం నిర్వహించారు. గతేదాది ఆగస్టు 10వ తేదీన అందరినీ ఒక తాటి మీదకి తీసుకొని వచ్చి ఖమ్మం కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహం నిర్వహించి ప్రభుత్వానికి తమ డిమాండ్ ను తెలియజేశారు.గతంలో ఎన్నడూ ఖమ్మం చరిత్రలోనే కనివిని ఎరుగని మున్నేరు వరద బీభత్సవానికి కకావికలమైన ప్రజల కన్నీళ్లను తుడవడానికి వేలాది మందికి నిత్యవసర సరుకులను , ఆర్థిక సహాయాన్ని వివిధ వృత్తులలో శిక్షణా శిబిరాలను నిర్వహించి వరద బీభత్సవ బాధితులందరికీ అండగా, తోడుగా నిలిచారు. 25 వసంతాల జూబిలీ వేడుకలను కరుణగిరిలో ప్రారంభించి అన్ని ప్యారిస్లలో నిర్వహించేలా ప్రోత్సహించారు. పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో గతేదాది మే 30వ తేదీన ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల మేరీమాత స్వరూపం నిర్మించడానికి మేత్రాసనం తరుపున పాలేరు విచారణ గురువులకు తమ ఆర్థిక మద్దతును అందించి ప్రోత్సహించారు.ఈ 76 అడుగుల మేరీమాత స్వరూపాన్ని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలు నుంచి విశ్వాసులు, విదేశీయులు వచ్చి దర్శించుకోవడం జిల్లా ఖ్యాతిని దశదిశలా ఇనుమడింప చేస్తున్నారు. ఈసారి ఫిబ్రవరి 27 ,28, మార్చి 1, 2 తేదీలలో జరిగిన కరుణగిరి ఉత్సవాలలో గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున జనాదరణ లభించింది. డాక్టర్ సగిలి ప్రకాష్ బిషప్ గా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదిలో జరిగిన కరుణగిరి సంబురాలు జిల్లాలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సంబురం గా ప్రసిద్ధి పొందింది. బాధ్యతలు చేపట్టిన తొలి సంవత్సర కాలంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ , విశ్వాసులు, మత గురువులు, పలు కమిటీలతో సన్నిహితంగా ఉంటూ, సందిగ్ధత వచ్చినప్పుడు గుండె తలుపులు తెరిచి సమన్యాయం జరిగే విధంగా చేస్తున్న కృషి అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నది.

# బిజెపి ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిస్తుంది

## చేర్యాల మండల కోఆర్డినేటర్ మెడ శ్రీనివాస్






**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేర్యాల మండలంలోని కడవేరుగు పెద్దరాజుపేట పోతి రెడ్డిపల్లి గ్రామాలలో తొలుత అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల మండల కోఆర్డినేటర్ మెడ శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్ధించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల దేశ ప్రజలు విస్తూపోతున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యంగా అండగా ఉంటుందని, అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో సిసి రోడ్లు కడవేరుగు బ్రిడ్జి నిర్మాణం . ప్రతి గ్రామానికి రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్క సంతోష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం భాల చందర్ , డేవిడ్, కోట వెంకటస్వామి, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడపు మహేష్ ఆరుట్ల వినీత్, సన్నీ, రాకేష్, తాళ్లపల్లి రమేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు దాసరి కళావతి, వంగ జయ, రేకులపల్లి విజయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్లు కనకయ్య, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంతో భోజనం చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు, అక్షిత ప్రతినిధి :

బొమ్మలరామారం : మండలం మర్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అందిచిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని నిరుపేద దళిత కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం చేశారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకోసం అందజేసిన సన్న



బియ్యంతో పేద ప్రజల ఇంట్లో పండుగ చేసుకుంటున్నారని, వారితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

శ్రీరామ నవమి సందర్భంగా మధర్ థెరిస్సా యూత్ తమ్మరబండపాలెం వారి ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ రోజు టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలైన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, స్నేహభావం పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువకులు క్రీడలే కాకుండా సమాజంలో స్వచ్ఛంద కార్యక్రమాలలో కూడా ముందుండాలని, ఎటువంటి చెడు అలవాట్లకు గురికాకుండా అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఈ మూడు రోజుల పాటు విజయవంతంగా క్రికెట్ పోటీలు నిర్వహించిన మధర్ థెరిస్సా యూత్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనా కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ నౌమన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు కర్ల సుందర్ బాబు, యువజన నాయకులు బహుమతి దాతలు షేక్ అబ్దుల్ అలీమ్, షేక్ నిసార్, షేక్ దస్తగిరి, షేక్ జమీర్, షేక్ అజ్జు, లాజర్, పోటు నరేష్, గిరి, సమీర్, క్రీడల నిర్వాహకులు బొజ్జా నరేష్, బాపట్ల శ్రీకాంత్, ఉప్పెల్లి నరేష్, కైలాసం ప్రవీణ్, గాజుల తిరపయ్య, ఉప్పెల్లి నాగేశ్వరరావు, గాజుల వీరయ్య, ముదిగొండ రాజా తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో పని చేస్తే తోడుగా ఉంటా

## పారిశుధ్య కార్మికులకు కాస్మొటిక్ కిట్ల పంపిణీ

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :**

బాధ్యతగా విధులు నిర్వహించండి మేము తోడుగా ఉంటామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కాస్మొటిక్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ గతల కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నాకు సాధ్యమైనంత వరకు మీ అందరి సమస్యలు తీర్చేందుకు నేను కృషి చేస్తానని అన్నారు. విధుల నిర్వహణలో




బాధ్యతగా ఉంటూ మిర్యాలగూడ పట్టణ పరిశుభ్రతకు స్వచ్ఛదనానికి కృషి చేయాలన్నారు. పనులను బాధ్యతగా నిర్వర్తిస్తే మీ వెంటే ఉంటూ మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తమకి అందాల్సిన కాస్మొటిక్స్ కానీ, పెండింగ్ లో ఉన్న జీతాలు, ఇతర బిల్లులు అన్ని మంజూరు చేయించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల్లో గానీ సిబ్బందిలో లగానీ పనులు చేయకుండా బాధ్యతా రహితంగా ఉంటే వారిపై వెంటనే కఠిన చర్యలు లతీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని రద్దీగా ఉంటే ప్రధాన ప్రాంతాలు బస్టాండ్, మార్కెట్, డాక్టర్స్ కాలని ఇతర ప్రదేశాలలో పరిశుభ్రంగా లేకపోయినా అక్కడి సిబ్బంది పై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ మాట్లాడుతూ 14 సంవత్సరాల తరువాత ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ కార్మికులకు కాస్మొటిక్ కిట్ అందజేయాలి అనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో 60 ఏళ్ల వయసు దాటిన వారికి విరమణ ఇస్తూ వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని అనే నిర్ణయాన్ని కూడా ఎమ్మెల్యే సూచించారని అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, డిఇఇ వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎండి.జాని, బాలు, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జాఫర్, కిరణ్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

AKSHITHA NATIONAL DAILY

జాతీయ దినపత్రిక

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 9 ఏప్రిల్ 2025

పేజీలు : 8


# సన్నబియ్యం... చారిత్రాత్మకం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ఇందుగులలో సన్నబియ్యం పథకం లబ్దిదారు జానకమ్మ ఇంట్లో మధ్యాహ్నభోజనం**



వార్త 2లో



## పలు ఐకెపి సెంటర్లు ప్రారంభోత్సవం

వార్త 8లో




## సర్కారు బడి పిలుస్తోంది రా. కదలి రా..

వార్త 8లో

## పోసాన్ పల్లి గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలములో ఉన్న పోసాన్ పల్లి గ్రామమునకు గారిమా అగర్వాల్ అడిషనల్ కలెక్టర్ సిద్దిపేట వారుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణములు,పాఠశాల విద్యార్థులతో సంభాషణ, ల్యాబ్ మరియు మధ్యాహ్న భోజనని పరిశీలించిన కలెక్టర్ ఇట్టి కార్యక్రమములో వి. శ్రీనివాస వర్మ ఎంపీడీఓ, తహసీల్దార్ దివ్య, మిషన్ భగీరత ఏ ఈ, డిటి, పంచాయితీ కార్యదర్శి ఎండీ. జావీద్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బూరుగు గణేష్ గౌడ్,మరియు సభ్యులు,ఐకేపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**శాలిగౌరారం మార్చి 25 అక్షిత న్యూస్ :**

గర్భిణీ స్త్రీలు పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసుకున్నపుడే ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి డాక్టర్ శ్వేత అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్బంగా శ్వేత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైనతీసుకొని డాక్టర్ల సలహాలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసూతి కావాలన్నారు. పౌష్టికాహర దాతలు చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ కూతురు యంగలి చైత్ర జన్మదినం సందర్బంగా గర్భణి మహిళలకు, ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాల్వాయి వెంకటేష్,ఎం ఎన్ హెచ్ సీ శ్వేత,పి హెచ్ ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయా మణి. లయన్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్య నారాయణ, క్లబ్ ప్రతినిధులు దునక వెం కన్న, గుండ్ల రామ్మూర్తి, కప్పల శ్రీకాంత్, కర్నాటి శివశంకర్, ఏఎన్ఎంలు ఆశా వర్క ర్లు మనిమద్దే, గురజాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.






## 8 నుండి 22 వరకు పోషణ పక్షం

వార్త 8లో

# సన్నబియ్యం...చారిత్రాత్మకం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ఇందుగులలో సన్నబియ్యం పథకం లబ్దిదారు జానకమ్మ ఇంట్లో మధ్యాహ్నభోజనం

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదలకు మేలు జరిగే పథకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె నల్లగొండ జిల్లా, మాడ్గులపల్లి మండలం, ఇందుగుల గ్రామంలో సన్న బియ్యం పథకం లబ్దిదారు జానకమ్మ ఇంట్లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జీ అధికారి హరీష్ కుమార్ లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని,గతంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత కింద దేశవ్యాప్తం గా బియ్యం పంపిణీ చేసేదని ,అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉచిత బియ్యం పంపిణీచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని, ఇది నూటికి నూరు శాతం పేదలకు మేలు జరిగే కార్యక్రమన్నారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారని, సన్న బియ్యాన్ని సక్రమంగా సరఫరా చేసేందుకు జిల్లాలోని సుమారు 1000 రేషన్ షాపులకు నూటికి నూరు శాతం బియ్యాన్ని తరలించడం జరిగిందన్నారు. 9 ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్ద వేయింగ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా తప్పులు దొర్లకుండ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో అన్ని చోట్ల సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతున్నదని, సన్న బియ్యం పంపిణీతో పాటు, లబ్ధిదారులతో కలిసి జిల్లాలోనిప్రజాప్రతినిధులందరూ భోజనం చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రతి పేద కుటుంబానికి చేరుకోవాలన్నదే తమ లక్ష్యమ న్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్ ,స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ తిరుమలస్వామి ఏపీఎం భాషపాక



చంద్రశేఖర్ లతోపాటుతాజామాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు,జిల్లా కాంగ్రేస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, మునుగోటి యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ రెడ్డి, రేషన్ డీలర్లు శ్రీనివాస్ సౌజన్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా అనురాధ శ్రీనివాస్ రెడ్డి, పందిరి దయాకర్, తాందారుపల్లి నాగరాజు, పెరుమళ్ళ నాగరాజు, కొడదల సైదులు, దాసరి సైదులు, పందిరి సతీష్, ఉగ్గం రామకృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు పిహెచ్ సీ తనిఖీ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**



జిల్లాలోని మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, ఓపి ,ఇన్ పేషెంట్ సేవలు, వైద్యపరికరాలు,భవనం ,ఇతర సౌకర్యాలను వైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో తాగునీటి సమస్య ఉందని డాక్టర్ తెలుపగా తక్షణమే మోటారు, బోరు మంజూరుకు ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకుగాను వార్డుతో పాటు ,ఓపీలో రెండు ఏసీలను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ ,మందులునిల్వ ఉంచేందుకు ఒక డొమెస్టిక్ ఫ్రిడ్జ్ ను మంజూరు చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా ఉన్న పాడుబడిన భవనాన్ని వెంటనే తొలగించాలని ఎంపీడీఓ తిరుమల స్వామిని ఆదేశించారు. ఆసుపత్రికి మంగళవారం ఓపి సుమారు 50మంది వరకు వచ్చారు.హాజరు రిజిస్టర్ , ఏ ఎన్ సి రిజిస్టర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్టెరిలైజేషన్ కిట్ ,డెలివరీ కిట్ ను, బేబీ వార్మర్ ను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు ఈ కార్యక్రమంలో. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ , ఏటీఎం భాషపాక చంద్రశేఖర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, మునుగోటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# సింహాచలం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

. విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సింహాచలం ప్రమాదం లో మరణించడం పట్ల శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై కూకట్పల్లి నుండి మియపూర్ వైపు వేగంగా దూసుకువచ్చిన లారీ వలన అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ సింహాచలం మృతి చెందదడం చాలా బాధకరమైన విషయం అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాము అని , వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున సహాయం అందేలా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని , వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పి ఆ సి చైర్మన్ గాంధీ అన్నారు. అదేవిధంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికేండేర్,రాజవర్ధన్ లు కూడా త్వరగా కోలుకోవాలని కోరుకుంటునాని అన్నారు.

# జాబ్ మేళాకు పక్కడ్బందీ ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్

## సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఏప్రిల్ 11వ తేదీన వరంగల్ నగరంలోని సికే నాయుడు కన్వెన్షన్



హల్ లో జరిగే జాబ్ మేళా కు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 9:30 గంటల నుండి జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పై నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్,జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఏసీపీ. నందిరామ్ నాయక్, జిల్లా అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తిస్థాయిలో నీరు అందేలా చర్యలు తీసుకుంటా...

## రైతులకు కొరత లేకుండా చూడాలి...

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి....



**జనగామ/ మద్దూరు, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ మద్దూర్ మండలం లద్దునూర్ గ్రామంలో మంగళవారం పిఎ సిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ...మద్దూర్ మండలంలోని లద్దునూరు గ్రామం ఇది ఒక ఆదర్శవ్యవసాయ గ్రామంగా నిలుస్తోంది. ఇక్కడి రైతులు ఎంతో కష్టపడుతూ మంచి పంటలు పండిస్తుంటారు.లద్దునూరు రిజర్వాయర్‌లో నీటి లీకేజీ కారణంగా, పంటకాలంలో నీరు నిలువకపోవడం రైతులకు పెద్ద సమస్యగా మారింది. వచ్చిన నీరు వచ్చినట్టు వెళ్లిపోతుండటం వల్ల నీటి నిల్వ లేని పరిస్థితి నెలకొంది. మరమ్మతు పనులు చేసిన ప్రయత్నాలు కొంతమేర సఫలం అయిన ప్పటికీ, పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదు.ఇంకోవైపు, ఓఎండ్ఎం స్టాఫ్‌లు మెగా కంపెనీకి సంబంధించిన వారు 34 రోజుల పాటు సమ్మె చేయగా, ప్రభుత్వం వారి బకాయిలు రూ.6 కోట్లు విడుదల చేయకపోవడం దురదృష్టకరం. 34 రోజుల పాటు పంప్‌హౌస్ బంద్ చేయడం వల్ల నీటి సరఫరాలో అంతరాయం కలిగింది. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా, బొమ్మకూరు నుంచి లెఫ్ట్ కెనాల్ ద్వారా లద్దునూరు వరకు నీరు చేరుతోంది. గతంలో పేస్ 1లో 350 క్యూసెక్కులు, పేస్ 2లో 550 క్యూసెక్కుల నీరు అందేది. ఇప్పుడు పేస్ 3లో 1800 క్యూసెక్కుల నీటిని అందించేందుకు సిద్ధంగా ఉంది.ఈ 1800 క్యూసెక్కుల నీటిని తీసుక వచ్చేందుకు రామప్ప దగ్గర నుంచి దేవన్నపేట వరకు 46 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. దేవన్నపేట నుంచి 7 కిలోమీటర్ల పైప్‌లైన్ పంప్ లైన్ కూడా పూర్తయింది. మొన్న ఒక మోటార్‌ను ప్రారంభించగా, రెండవ మోటార్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ప్రాజెక్టు పనులను రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ వానాకాలం నాటికి లద్దునూరు, బొమ్మకూరు, తపస్ పల్లి రిజర్వాయర్లకు పూర్తిస్థాయిలో నీరు అందేలా చర్యలు తీసుకుంటా..రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని పార్టీలూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా నీటి సరఫరా నిరంతరంగా సాగేలా చూడాలి.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కోతలు లేకుండా చూడాలి.. కొనుగోలు కేంద్రాలపై అధికారుల ఎప్పటికప్పుడు ఉండాలనీ సూచించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు వరం

## - రైతులు దళ్లారా నమ్మి మోసపోవద్దు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

యాసంగిలో రైతులు వారి సాగుచేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు దౌల్తాబాద్ సొసైటీ ద్వారా దొమ్మాటలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం కార్యదర్శి మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ పంజాల మల్లేశం గౌడ్, తదితరు కలిసి తరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పరిధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు పేర్కొన్నారు. దళాలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి సెంటర్ల ద్వారా కోనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. మొదటి దశ వేసిన వరి కోతలు కోతదశకు వచయని రైతులు వెంటనే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ 500 బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షబ్బీర్, కనకయ్య, స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాసిం, బొర్రోళ్ళ స్వామి,ఈరన్న గారి శంకర్, రాజు, రాములు, శ్రీనివాస్ రెడ్డి, నర్రా ఎల్లయ్య, గొల్ల మహేష్, కరుణాకర్, మల్లేశం,బుధయ్య,స్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం అవ్వాలి అనే ఉద్దేశ్య%శీ%తో మండలంలోని బురహాన్ పల్లి గ్రామం నుండి కొండూర్ మీదగా "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్ర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పాదయాత్ర రాయపర్తి మండల ఇంచార్జ్ అస్రఫ్ పాల్గొన్నారు. పాదయాత్ర భూరాహన్ పల్లి గ్రామం నుండి కొండూర్ మీదుగా కొనసాగగా, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర "భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం" అనే నినాదాలతో విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రేడ్డి మాట్లాడుతూభారత రాజ్యాంగ అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్"




కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్ర మాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ భూరహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, కొండూరు గ్రామపార్టీ అధ్యక్షుడు గిరగాని రాజు మండల నాయకులు స్థానిక ప్రజలు వివిధ గ్రామ పార్టీ శాఖ అధ్యక్షులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోనీ కొత్త రాయపర్తి కాలానికి చెందిన గారే యమున ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం మృతురాలి కుటుంబాన్ని యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు గారే వెంకటస్వామి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు పరామర్శించి 24500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.అ నంతరం కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారే కృష్ణమూర్తి మృతురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారే నర్సయ్య యూత్ గౌరవ అధ్యక్షులు గారే వెంకన్న, గారే శ్రీను, గారే సందీప్ మాచర్ల పరమేష్, గారే కుమార్ యూత్ ప్రధానకార్యదర్శి గారే మదు ఉపాధ్యక్షుడు గారే నరేష్ కోశాదికారి గారే విష్ణు, గారే బాబు, గారే మహేందర్, గారే రమేష్, గారే రాజు, గారే శ్యామ్, గారే మహేందర్, గారే కిరణ్, గారే సంపత్,గారే వినయ్,గారే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి...

## గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నా పట్టించుకునే నాధుడు లేడు...

## ప్రజా సమస్యల పోరాటం కొనసాగిస్తూనే ఉంటా..

## మద్దూర్, దూల్మెట మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం...

## జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ/ మద్దూర్, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నాం. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునీచ్చారు. మంగళవారం జనగామ నియోజకవర్గం మద్దూర్ మండలంలోని తాజా గార్డెన్ లో మద్దూర్, దూల్మెట మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ముందుగా ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గత 16 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతోనే అసెంబ్లీ వేదికగా ప్రజల సమస్యల్ని ప్రధానంగా ప్రస్తావించాను. సాధారణంగా ఒక ఎమ్మెల్యేకు అసెంబ్లీలో ఎక్కువసేపు మాట్లాడే అవకాశం తక్కువగా లభిస్తుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్న తనకు, కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో ప్రజల ధ్వని సభలో వినిపించగలిగాను...అధికారంలో మంత్రులే మాట్లాడే పరిస్థితుల్లో, ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన తనకు బడ్జెట్ సమావేశాల్లో ప్రతి అంశంపై ధీటుగా మాట్లాడే అవకాశం దక్కింది.. ప్రభుత్వం అవగాహన లేకుండా అసత్యాలను ప్రచారం చేస్తుంటే, ప్రతీ రోజు నిలదీసి ప్రశ్నించాం.ధరణి వ్యవస్థపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కోటి 52 లక్షల ఎకరాల భూమి ధరణిలో రైతుల పేర్లతో భద్రంగా ఉందని, వారికీ పూర్తి హక్కులు కల్పించిందని వెల్లడించారు.

ధరణి వెబ్‌సైట్‌ను ఇప్పటికే 12 కోట్ల మంది సందర్శించారని, ఇది ప్రజల్లో విశ్వాసాన్ని సూచిస్తుంది.కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రూ.పైసా ఖర్చు లేకుండా 7 లక్షల ఎకరాల సాధా బైనామాలను రెగ్యులరైజ్ చేసిన ఘనతను సొంతం చేసుకుంది...రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసినది బీఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.ధరణిలో లోపాలను సరిదిద్దకుండా దళారుల ప్రేరణతో వ్యవస్థను చెడగొడతున్నారని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. “జమాబందీ, మాన్యువల్ పహానీలు మళ్ళీ తీసుకురావాలన్నది వెనకబాటుదనం” అని అభిప్రాయపడ్డారు.అంతేకాక అనుభవదారుల కాలమ్ పేరుతో రైతులను మళ్ళీ మోసం చేస్తున్నారని ఆరోపించారు. మ్యూటేషన్ కోసం తహసీల్దార్ సంతృప్తి అనేది అక్రమాలకు దారి తీస్తుందని హెచ్చరించారు..గతంలో పేస్ 1లో 350 క్యూసెక్కులు, పేస్ 2లో 550 క్యూసెక్కుల నీరు అందేది. ఇప్పుడు పేస్ 3లో 1800 క్యూసెక్కుల నీటిని అందించేందుకు సిద్ధంగా ఉంది.ఈ 1800 క్యూసెక్కుల నీటిని తీసుక వచ్చేందుకు రామప్ప దగ్గర నుంచి దేవన్నపేట వరకు 46 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. దేవన్నపేట నుంచి 7 కిలోమీటర్ల పైప్‌లైన్ పంప్ లైన్ కూడా పూర్తయింది. మొన్న ఒక మోటార్‌ను ప్రారంభించగా, రెండవ మోటార్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ప్రాజెక్టు పనులను రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ వానాకాలం నాటికి లద్దునూరు, బొమ్మకూరు, తపస్ పల్లి రిజర్వాయర్లకు పూర్తిస్థాయిలో నీరు అందేలా చర్యలు తీసుకుంటా...






# తుర్కయంజాల్ ఎఫ్ ఎస్ సి ఎస్ ను సందర్శించిన ఒడిస్సా రాష్ట్ర రైతు సంఘ నాయకులు

## టి జి కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్యను సన్మానించిన ఒడిస్సా రైతు సంఘాల నాయకులు





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**

ఒడిశా రాష్ట్రం, రైడ జిల్లా నుండి 15 రైతు సంఘాల ( పిఎసిఎస్) అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు సహకార పర్యటనలో భాగంగా మంగళవారం రోజు తుర్కయంజాల్ ఎఫ్ ఎస్ సి ఎస్ ని సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ పనితీరును ప్రశంసించి, సొసైటీ ఛైర్మన్, టీజీకాబ్ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యని కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్బంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతు రైతులకోసం 3 నూతన గోడౌన్ లు ధన్యము స్టోరేజ్ కోసం నిర్మిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ఛైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సంజీవ్ రెడ్డి, వంగేటి లక్ష్మ రెడ్డి, సొసైటీ సీఈవో వై. రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రాయపర్తి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య గత కొద్దిరోజుల క్రితం ఆనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగ వారిని మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులను అతని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలి అని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలోతొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి మరియు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



రామన్నపేట అక్షిత ప్రతినిధి

నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య అన్నారు. కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం పేదల వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, వడ్డెబోయిన వెంకటేశం,మండల కమిటీ సభ్యులు గన్నపైన విజయభాస్కర్, నీలా అయిలయ్య,గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్, కొమ్ము అంజయ్య ఆమనగంటి స్వామి, పుట్టల ఉదయ్ కుమార్, ఆముద ఆంజనేయులు, బూడిద బిక్షం, కన్నబోయిన రాజాలింగం, మేడి ముకుంద, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణ లో లారీ ప్రమాదంలో మరణించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సింహాచలం కి నివాళి..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.



. ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మియపూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ (హెూంగార్డ్) మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.. సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై కూకట్పల్లి నుండి మియపూర్ వైపు వేగంగా దూసుకువచ్చిన లారీ అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ సింహాచలం మృతి చెందడం చాలా బాధ కలిగించిందని వారి కుటుంబానికి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము అని ఆయన తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికేందేర్,రాజవర్ధన్ త్వరగా కోలుకోవాలని అన్నారు.

# బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్ కు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

### కొడారి వెంకటేష్‌కంజ్యూమర్ ఆక్టివిస్ట్

ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో



బిఐఎస్ భారత ప్రభుత్వానికి చెందిన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించే సంస్థ అని, దాని పై అవగాహన పెంచుకోవాలని కంజ్యూమర్ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో "బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్" కు సహకరించిన జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1947 లో అప్పటి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బిఐఎస్ ను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. బిఐఎస్ యాక్ట్ -2016 , సెక్షన్ 17 ప్రకారం 679 వస్తువులపై బిఐఎస్ దృవీకరణ తప్పనిసరిగా ఉండాలని భారత ప్రభుత్వం చట్టం చేసిందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం- 2019 ప్రకారం వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు , బిఐఎస్ కేర్ యాఫ్ ద్వారా వస్తువుల నాణ్యత తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. నాణ్యత పై అనుమానం కలిగితే అదే యాప్ ద్వారా పిర్యాదు చేసి నష్ట పరిహారం కూడా పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. గత నెల మార్చి 27 న శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని "అమేజాన్ వేర్ హౌస్" పై బిఐఎస్ అధికారులు దాడి చేసి, బిఐఎస్ అనుమతులు లేకుండా వినియోగదారులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్న సుమారు 50 లక్షల రూపాయల విలువగల వస్తువులను బిఐఎస్ సీజ్ చేశారని ఆయన అన్నారు. ప్రతి వినియోగదారుడు బిఐఎస్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని, మన హక్కులను కాపాడుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

# కో- అపరెటీవ్ అభివృద్ధి వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

వరంగల్, అక్షిత బ్యూరో:

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,సంబంధిత అధికారులతోజిల్లా కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం, జాయింట్ వర్కింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్న ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీస్ రీ ఆర్గనైజేషన్ పై డెవలప్మెంట్ యాక్టివిటీస్ గురించి ,జన ఔషధీ గురించి,ఎఫ్, పి,ఓ,ఎస్.ఫార్మర్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ గురించి సవివరంగా చర్చించడం జరిగింది. జిల్లా నుండి కొత్త , పిఏ,సి,ఎస్ గుర్తించడం జరుగుతుందని,జన ఔషధీ కేంద్రాలను గుర్తించడం ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ నీరజ, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఆర్టికల్చర్ అధికారి ఫిషరీస్ నాగమణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

### -బిఆర్ఎస్ బిజెపిలకు తగిన గుణపాఠం చెపుతాం

### -కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పథకాలు ఓర్వలేక సోషల్ మీడియాలో బిఆర్ఎస్ బిజెపి పార్టీలు అసత్యపు ఆరోపణలు మానుకోవాలని లేకుంటే ప్రజలు బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కనులకు కనిపించడం లేదా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ బిజెపి చేస్తున్న విమర్శలకు మంగళవారం రోజున ఆయన స్పందించి మాట్లాడుతూ గత పాలకులు ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిన రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మూడు కోట్ల పదిలక్షల మందికి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది నిజం కదా.



సుమారు 82శాతం మందికి లబ్ది జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద కుటుంబాలకు ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, సుమారు 150 కోట్ల మహిళలు ఉచిత బస్సులో ప్రయాణం చేస్తున్నారని, రైతులకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ రైతుబంధు జరిగింది. యువకులకు 57వేల ఉద్యోగాలు ఒక సంవత్సరంలో యువతకు అందించారని, పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి, పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకం అమలు అవుతుందని ప్రతిపక్షాలకు ఈ పథకాలు కనిపించడం లేదా.. నూటికి నూరు శాతం ఏ ప్రభుత్వం కూడా అమలు చేయని పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల మసీదు బండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వారి బృందం కార్పొరేటర్ గారిని శాలువా కప్పి షీల్డ్ బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తన డివిజన్ లోగల సురభి కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో నిర్మించబడిన ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన చదువులు చదవడానికి దోహదపడుతున్నారని చదువు పట్ల తమకున్న అపారమైన ప్రేమ, గౌరవమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో చదువుతోపాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య, సదానంద యాదవ్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి, పి.ఆర్.టీ యు. టీ.ఎస్ జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, మండల పి.ఆర్.టి.యు టి. ఎస్ అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, దర్గా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు, శేరిలింగంపల్లి కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, కొండాపూర్ పాఠశాల మాజీ హెడ్మాస్టర్ పల్లె అనంతరెడ్డి, యూసుఫ్, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగారెడ్డి, కొండాపూర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణా సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానం

## -జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురంధర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



క్రిస్టియన్ మైనారిటీల కొరకు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థ(ట్రైనింగ్ పార్ట్ నర్)లుగా నియమించుటకు గాను వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి పురంధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎన్ఎస్డీసీ ) /టాస్క్(టాస్క్ )/ ఈ.జి.ఎం.ఎం. (ఈజిఎంఎం) (మెప్మా )/ఎంఎస్ఎంఈ )తో గుర్తింపు అనుసంధానం అయి ఉండాలని లేదా డిడియు జికెవై పిఎంకెవై పిఎంకెవివై పిఎంకెకె మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫ్ఫైర్స్ కేంద్ర ప్రభుత్వ మొదలగు వారిచే ట్రైనింగ్ పార్టర్ గా ఉన్న వృత్తి శిక్షణ సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ గృహ కల్ప రెండవ అంతస్తు ఎం.జె.రోడ్ నాంపల్లి హైదరాబాద్ లో తమ పూర్తి వివరాలతో (2) సెట్ దరఖాస్తులను ఏప్రిల్ 12 లోగా సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజ్యాంగ రక్షనే ధ్యేయం,,

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

పేదవాడి కళ్లలో ఆనందమే లక్ష్యం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరిరాజ్యాంగ రక్షణ ధ్యేయంగా పేదవాడి కళ్లలో ఆనందమే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. మంగళవారం రోజు మంగ్దుపూర్, రాంపూర్ గ్రామాల పాదయాత్ర లో ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్ లతో కలిసి మాట్లాడారు. పేదోళ్ల కళ్ళల్లో ఆనందం చూడడమే రాష్ట్ర కాంగ్రెస్ లక్ష్యమని, రాజ్యాంగ రక్షణే ఏఐసీసీ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్ ల ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.రాంపూర్ గ్రామంలో బాబాసాహెడ్ డా. బీఆర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని హేళన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎనగందుల యాదగిరి, ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...**

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రైతులు ఆరుగాల శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బచ్చన్నపేట పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్ధులు, పిఎసిఎస్ సీఈఓ బాలస్వామి, పలు పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీల పాల్గొన్నారు.



# ఓ యూ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ పోతరాజు వెంకటేశ్వర్లు

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డు ( మాలిపురం) నివాసి పోతరాజు బిక్షమయ్య యాదమ్మ కుమారుడు పోతరాజు వెంకటేశ్వర్లు డిగ్రీ వరకు తిరుమలగిరిలో చదువుకున్నాడు ఉన్నత చదువుల కొరకై ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీ హెచ్ డి ప్రవేశం పొందినాడు.తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్ర అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి ఈరోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో డాక్టరెట్ పొందినాడు. డా.పోతరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువుల తల్లికి నిలయమైన, ఉద్యమాల గడ్డ ఎందరో మహానీయులు చదువుకున్న ఈ నేల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహానుభావులం దరికీ ఉస్మానియా యూనివర్సిటీ ఆదరించింది. కావున ఇదే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నాకు డాక్టరేట్ ప్రధానం చేసిన చదువుల తల్లికి ఎప్పటికీ రుణపడి ఉంటాను నా పరిశోధనకు సహకరించిన మా చరిత్ర విభాగం ప్రొఫెసర్లకి మరియు కవులు కళాకారులు మేధావులు విద్యావంతుల అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని అన్నారు. మా మాలిపురం మట్టి బిడ్డకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి గొప్ప డాక్టరేట్ అందుకున్నందుకు గ్రామ ప్రజలు పలువురు అభినందించారు.



# మియాపూర్ ప్రసన్నాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు





**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 108 కలశాలతో అభిషేకం, మరియు సింధూర అలంకరణ ,అర్చన నివేదన, ఆకు పూజ ,మంత్రపుష్పం ,మంగళ హారతి ,తీర్థ ప్రసాద వితరణ, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ మరియు మియాపూర్ 108 డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రసన్నాంజనేయ స్వామిపూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,రాగిర్ శంకర్ గౌడ్,రాచమల్ల కరణ్, భాస్కర్ గౌడ్, సతీష్ గౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్,వీరమల్ల వీరేంద్ర గౌడ్, వీరమల్ల అశోక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, రాచమల్ల వెంకటేష్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండారు రాంచందర్ ముధిరాజ్, తాండ్ర వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్ ,తాండ్ర రాంచందర్ గౌడ్, రమేష్ గౌడ్, వేణు జైరాం, సాయి గౌడ్,ఎలియాస్ షరీఫ్,మోహన్ ముధిరాజ్, మహేందర్ ముధిరాజ్, బండి రామకృష్ణ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, మానేపల్లి సాంబశివరావు,నాగరాజ్, రాంప్రబు,శ్రీనివాస్ ముధిరాజ్, సురేష్ ముధిరాజ్, విజయ్ ముధిరాజ్, చిరంజీవి ,నరేందర్ ముధిరాజ్ ,రవి గౌడ్, కొండయ్య, బాపన్, సాయిరామ్, సతీష్ చారి, చెగూరి కిరణ్ గౌడ్, పాల్గొన్నారు.

# భగవద్గీత పఠనంలో కోదాడ వాసి కనుమర్లపూడి స్వప్న కు గోల్డ్ మెడల్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పట్టుదలతో నిర్విరామంగా 18 అధ్యాయాలు, 701 శ్లోకాల పారాయణం.ఆమె ఓ సాధారణ గృహిణి. ఒకవైపు కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తూనే మరో వైపు తనకు ఇష్టమైన సబ్జెక్టులో ఏదైనా సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తూనే లక్ష్యాన్ని చేరుకోడానికి ఆమె రేయింబవళ్లు శ్రమించారు. అందుకు తగిన ఫలితాన్ని కూడా అందుకున్నారు. ఆమెనే కనమర్లపూడి స్వప్న . మైసూర్ లోని శ్రీగణపతి సచ్చిదానంద ఆధ్వర్యంలో అవధూత దత్తపీఠం ప్రతి యేటా నిర్వహించే భగవద్గీత పారాయణ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే స్వప్న బంగారు పతకాన్ని సాధించారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలు, 700 శ్లోకాలను నిర్విరామంగా పారాయణం చేశారు. వారం రోజుల క్రితం దుండిగల్లోని దత్త ఆశ్రమంలో శ్రీగణపతి సచ్చిదానంద స్వామి నుంచి గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ను అందుకున్నారు. సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించారు. కోదాడలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తనకు లభించిన గుర్తింపు గురించి మాట్లాడారు.




## సుమారు 9 నెలలు శ్రమించా..

గత 9 నెలలుగా ఆన్లైన్ ప్లాట్ఫామ్లో దీనిని అభ్యసించామన్నారు మొదటి ప్రయత్నంలోనే గీత పఠనంలో గోల్డ్ మెడల్ సాధించా. గీత మకరందం గ్రూప్లో టి. నాగలక్ష్మి. ఇతరుల నేతృత్వంలో తాత్విక అంశాలను విస్తృతంగా అధ్యయనం చేశాం అని తెలిపారు ఈ గ్రూపులోని గురువులు విద్యార్థులకు సరైన ఉచ్చారణను నేర్పించారు. 8 నెలలుగా రోజుకు 6-7 గంటల పాటు సాధన చేసామన్నారు. పరీక్షలో పాల్గొనడం అద్భుత అనుభవం. ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి తదుపరి విద్యార్థులకు గీతను బోధిస్తానన్నారు.



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రతి దరఖాస్తుకు, దరఖాస్తుదారునికి రశీదు అందించాలి

-ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు

-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్లికేషన్లు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లను పరిశీలించారు.పలువురు దరఖాస్తుదారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ యూనిట్ లను ఎంచుకున్నారు అని అప్లికేషన్లు క్షుణంగా చదివి పెట్టుకున్న యూనిట్ సంబంధించిన పనిలోఎంత మేరకు అనుభవం ఉన్నది ఎలాంటి కార్యచరణ చేసుకున్నారు కుటుంబ సభ్యుల తోడ్పాటు ఉందా అని కలెక్టర్ వాకాబు చేశారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని ఆన్ లైన్ లో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు ఉన్న వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లేదా సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో ఆఫ్ లైన్ దరఖాస్తులు కూడా సమర్పించవచ్చని కలెక్టర్ వివరించారు. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం 5 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేస్తూ దరఖాస్తుదారులకు రశీదు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా ఒక రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు అప్లికేషన్ స్వీకరణ రశీద్ అందించాలని కలెక్టర్ సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని అన్నారు.కలెక్టర్ పరిశీలన సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా సుజాత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలి

## రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

## రామన్నపేట మండల రజక వృత్తిదారుల సదస్సు



రామన్నపేట అక్షిత ప్రతినిధి

రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల స్థాయి సదస్సు లక్ష్మీ నరసింహా స్వామి మినీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మనసుకు ముందు మండల వ్యాప్తంగా రజకులు భారీ సంఖ్యలో చాకలి ఐలమ్మకు ర్యాలీ అనంతరం జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆశయ మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన రజకవృత్తిదారుల రక్షణ కోసం అన్నారు. ఎకరాలుగా వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న రజకులు వెనుకబడి పేదరికంలోనే మగ్గుతున్నారని. వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ముఖ్య వృత్తుల్లో రజక వృత్తి ప్రధానమైనది. లాండ్రీ, వాషింగ్ మిషన్, ఐరన్ లాంటి పనులలో అదునాతన సంతరించుకుంటున్నా ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకం అందడంలేదన్నారు. రజకులకు జీవో 2ప్రకారం 250యూనిట్ల పథకం కింద ఇస్త్రీ చేసే వృత్తిదారులకు విద్యుత్ బకాయిలు ప్రతినెలా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దావకాన గురుకులాలు హాస్టల్లో పోలీస్ బెటాలియన్లు వివిధ దేవస్థానాలు ప్రభుత్వ వసతి గృహాల్లో కాంట్రాక్టు రజక సొసైటీలకే ఇచ్చే విధంగా జీవో నెంబర్ 102 అమలు చేయాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా రజక వృత్తిదారులకి వ్యక్తిగత రుణాలు 10 లక్షలు అందివ్వాలి. గ్రామాల్లో గతంలో కేటాయించినఇనాం, అసైన్మెంట్ భూములకు పట్టాలు చేయాలి. వెంటనే పాలకవర్గ నియమించి బీసీ రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని హాల్ అన్యాక్రాంతమవుతున్న ధోబి గాట్లను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి,మండల అధ్యక్షులు కొండూరి శంకర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం,పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్,బోనగిరి శ్రీను,అక్కెనపల్లి లింగయ్య,అక్కెనపల్లి సైదులు,నడిగోటి రమేష్,బాసాని దుర్గమ్మ, పొట్లచెర్వు శంకరయ్య, గంప సత్తయ్య, దావనూరు గోపాల్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మండలంలోని పలు ఐకెపి సెంటర్లు ప్రారంభోత్సవం

## ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

మంగళవారంసూర్యాపేట మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి సెంటర్లను అధికారులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వరిలో తేమశాతం లేకుండా ఆరబెట్టి మ్యాచరు వచ్చినాక కాంటాలు వేసేలా చూసుకోవాలని తెలియజేశారు ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలు ఇమాంపేట, కేసారం, తలకాంపాడు, కాసరబాద, కేటీ అన్నారం, టేకుమట్ల, ఎండ్లపల్లి, సోలిపేట, బాలెమ్ల గ్రామాల్లో సెంటర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం రణపంగా వెంకటయ్య, సీసీలు విజయ భాను, సునీత, సైదులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తిరుమల రావు, నకిరకంటి బాలక్రిష్ణ, మారేపల్లి ప్రభాకర్ కంచర్ల వేణు రెడ్డి శివరాత్రి బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడి పిలుస్తోంది రా. కదలి రా..

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సర్కారు బడి పిలుస్తుంది రా కదలిరా అంటు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులున్ని సౌకర్యాలు ఉన్న విశాలమైన తరగతి గదులు ఆట స్థలం గ్రంథాలయం సైన్స్ ప్రయోగశాల కలిగి, ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు రెండు జతల దుస్తులు అందిస్తూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పైసా ఖర్చు లేని నాణ్యమైన విద్యను పొందాలని ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు అన్నారు. ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 8 నుండి 22 వరకు పోషణ పక్షం

మిర్యాలగూడ, ఏప్రిల్ 8 అక్షిత ప్రతినిధి :

ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించబడుతున్న పోషణ పక్షం కార్యక్రమానికి మున్సిపల్ పరిధిలో సహకరించాలని మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పీడీ రేఖల మమత కోరారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ సమక్షంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరితో కలిసి కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. పోషణ అభియాన్ కార్యక్రమాలు, పిల్లల యొక్క పోషణ స్థాయిలో వయసుకు తగ్గ ఎత్తు, వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువులకు సంబంధించిన ఇండికేటర్స్ ను వివరించారు. మునిసిపల్ పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సంఘాలను కార్యక్రమం విజయవంతానికి సహకారం అందించాలని కోరారు.

# గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనాలు

## సన్మానించిన మేడి హరికృష్ణ



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

గురుకుల ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించిన చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క సంవత్సరము వట్టిమర్తి గ్రామం నుంచి 15 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా అందులో 11 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం అభినందనీయం అన్నారు.ఇక ముందు ముందు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రాథమిక స్థాయిలో విజ్ఞానం పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై జానకి, మరియు ఉపాధ్యాయురాలు ఎన్ సరస్వతి, డి మౌనిక, ఎల్ సరిత, డి భారతి, ఆర్ విమల తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ ప్రసన్నాంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మియాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో రాచమల్ల ఓం ప్రకాశ్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమంను నిర్వహించారు. రాచమల్ల ఓంప్రకాశ్ జగదీశ్వర్ గౌడ్ తో పాటు పాల్గొన్న మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దొర్నాల రవికుమార్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుదు కుంట్ల రాంబాబుబును , శ్రీకాంత్ బైకడి, నరేష్ కుమార్ యాదవ్, ఓంకార్ ముదిరాజ్ లను శాలువల తో సత్కరించి స్వామి వారి ఆశీస్సులను ఆలయ అర్చక బృందం చే అందించారు.

